జగనన్న సుపరిపాలనకు నాలుగేళ్లు

- వంచనకు మారుపేరు చంద్రబాబు
- టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు
- 2024 ఎన్నికల్లో టీడీపీ కథ ముగుస్తుంది
- 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం
- మంత్రి ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు


కంబదూరు: రాళ్లఅనంతపురం సచివాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


రాయదుర్గంటౌన్: కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: 2014 ఎన్నికల మేనిఫెస్టోను చెత్త బుట్టలో వేసి మోసగాడని నిరూపించుకున్న చంద్రబాబు.. తాజాగా మహానాడులో మరోమారు ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేస్తూ వంచనకు మారుపేరుగా నిరూపించుకున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చేతల్లో చేసి చూపిస్తున్న సీఎం వైఎస్ జగన్ పాలనను పేదలందరూ విశ్వసిస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో టీడీపీతో పాటు చంద్రబాబు శకం ముగియడం ఖాయమన్నారు. పట్టణంలోని మార్కెట్‌యార్డు ఆవరణలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలన సంబరాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం విప్ కాపు మాట్లాడారు. చంద్రబాబు హయాంలో దేశంలోనే అత్యంత అవినీతియమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఐసీఈఏఆర్ అనే సంస్థ సర్టిఫికెట్ ఇచ్చిందన్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి సీఎం వైఎస్ జగన్ పాలనలో పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాలు బాగా ఉన్నాయని చెప్పడం చూస్తే ఎవరు గొప్ప తెలుస్తోందన్నారు. అధికార పిచ్చిపట్టిన చంద్రబాబు పనికి రాని వేషాలు వేస్తూ ప్రజలను వంచించడమే లక్ష్యంగా చెత్త మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా కొత్తగా హామీలు ఇస్తున్న చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మరని జోస్యం చెప్పారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన 610 హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిన 420 చంద్రబాబు అని దుయ్యబట్టారు. ఈసారి ప్రజల చేతిలో చంద్రబాబుకు ఘోర పరాజయం తప్పదన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి కలిసికట్టుగా పని చేసి, జగనన్నను సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

అబద్ధాల 'కాలవ'

చంద్రబాబును మించిన మోసగాడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రెండేళ్లు కరోనా కాలం పోను మిగిలిన రెండేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి జోరుగా జరిగిందన్నారు. ఐదేళ్లు మంత్రిగా ఉన్న కాలవ ఎన్ని కోట్లు ఖర్చు పెట్టావో చెప్పే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. బోగస్ కూతలతో గ్రామాల్లో లేనిపోని ఆజ్యం పోస్తూ పబ్బం గడుపుకోవమే కాలవ పనిగా పెట్టుకున్నట్లు విమర్శించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు శాశ్వతంగా తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజు నాయక్, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి మాధవరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్టీ సిద్దప్ప, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, ఏపీ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, మైనారిటీ సెల్ కార్యదర్శి ఇస్మాయిల్, కణేకల్లు జెడ్పీటీసీ పద్మావతి, రాయదుర్గం జెడ్పీటీసీ మల్లికార్జున, గుమ్మఘట్ట ఎంపీపీ భవాని, మండల కన్వీనర్లు వన్నూరుస్వామి, మంజునాథ, ఈశ్వర్‌రెడ్డి, కేశవ్‌రెడ్డి, చిక్కణ్ణ, ముస్తాక్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, నాగరాజురెడ్డి, శంకర్‌రెడ్డి, కాంతారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లికార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం

కంబదూరు: రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టి మంగళవారం నాటికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. రాళ్ల అనంతపురం, ఎర్రబండ గ్రామాల్లో మంత్రి ఉషశ్రీచరణ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి పాలనను ప్రజల ముంగిటలకే తెచ్చారని చెప్పారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జగనన్న అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని, అభివృద్ధిని చూసి ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. జగనన్న వెంట నడిచేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలను సాధించడమే లక్ష్యంగా జగనన్న నాయకత్వంలో ముందుకెళ్తామని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ భీమేష్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచులు సంధ్య, మంగమ్మ, శివ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు అండగా ఉంటుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి పేర్కొన్నారు. పట్టణంలోని 21వ వార్డులో సోమవారం రాత్రి అనారోగ్యంతో శోభ (38) మృతి చెందింది. వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును మంగళవారం వార్డు కౌన్సిలర్ డిష్ గోవిందుతో కలిసి కాపు భారతి అందజేశారు. మిగతా సొమ్ము త్వరలో నామినీ ఖాతాకు జమ అవుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు ఫకృద్దీన్, షబ్బీర్, పెద్ద వన్నూరుస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు పవన్‌కుమార్, గంగాధర్, కొలిమి ఆనంద్, మల్లికార్జున, నగేష్, నరేష్, మద్దిలేటి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగన్ హామీలన్నీ నెరవేర్చారు


మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

ఉరవకొండ: మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ చందాచంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, ధనంజయ, నాగప్ప మాట్లాడారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా మేనిఫెస్టోను పవిత్రమైన ఖురాన్, భగవద్గీత, బైబిల్‌గా భావించి హామీలు నేరవేర్చారన్నారు. ఒక వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలోని బకాయిలను కుడా పూర్తిగా చెల్లించారన్నారు.

క్లుప్తంగా

రఘునాథరెడ్డి మృతి బాధాకరం


రఘునాథరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: మండల కేంద్రానికి చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు లేకిరెడ్డి రఘునాథరెడ్డి (49) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రఘునాథరెడ్డి మృతదేహానికి పార్టీ బీసీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు తిప్పారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులతో కలసి నివాళులు అర్పించారు. రఘునాథరెడ్డి తల్లిదండ్రులు సావిత్రమ్మ, ఓబిరెడ్డి, భార్య సరళ, కుమారులు సాయి జీవన్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డిని ఓదార్చారు.

ఆర్డీటీ ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపిక


అఖిలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉరవకొండ: మండల పరిధిలోని ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అఖిల అనంతపురంలోని ఆర్డీటీ ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగమంజుల, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మారుతిప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ రామాంజినేయులు మంగళవారం తెలిపారు. ఇటీవల ఆర్డీటీ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ అకాడమీ ఎంపిక ఫేజ్-1, ఫేజ్-2 పోటీల్లో అఖిల అద్భుతమైన ప్రతిభ కనబరిచిందన్నారు. అకాడమీకి ఎంపికైన అఖిలను ఇంటర్ వరకూ కార్పొరేట్ స్కూల్స్‌లో చదవించడంతో పాటు ఫుట్‌బాల్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఆర్డీటీ చొరవ తీసుకుంటుందన్నారు.

'టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు'


మాట్లాడుతున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న

బెళుగుప్ప: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న పేర్కొన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తి కాడంతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజినేయులు, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, మండల అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. నాలుగు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కరోనా లాక్‌డౌన్ ఉన్నా సంక్షేమ పథకాలు నిరంతరంగా అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజలను మళ్లీ మోసం చేయాలని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోతో వచ్చిందన్నారు. దీనిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. టీడీపీ గతంలో రాజధాని రైతులకు అర సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సెంటు స్థలం ఇవ్వడాన్ని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు మరొక్కసారి వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పురుషోత్తం రాజు, రమనేపల్లి సర్పంచ్ రమేష్, నాయకులు వీరాంజనేయులు, హనుమంతరాయుడు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

నెమలి మృతి


నెమలికి పంచనామా చేస్తున్న దృశ్యం

శెట్టూరు: మండల పరిధిలోని లక్ష్మంపల్లి పరిసర ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం అనుమానాస్పద స్థితిలో నెమలి మృతి చెందింది. పొలంలోకి వెళ్తున్న రైతులు కదల్లేక పడి ఉన్న ఒక పెద్ద నెమలిని గుర్తించారు. అప్పటికే నోటి నుంచి రక్తస్రావం జరగడంతో నెమలి మృతి చెందింది. రైతులు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనాథ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నెమలికి కళ్యాణదుర్గం ఆసుపత్రిలో ఏడీ డాక్టర్ నాగలింగేశ్వరరెడ్డి పంచనామా నిర్వహించారు. కాగా నెమలి వడదెబ్బతో మృతి చెంది ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

బాలిక అదృశ్యం

కుందుర్పి: నిజవళ్లి గ్రామానికి చెందిన బాలిక శైలజ మంగళవారం బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తండ్రి కదిరప్ప తెలిపాడు. శైలజ కుందుర్పి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. కదిరప్ప ఫిర్యాదు మేరకు బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కృష్ణమూర్తి తెలిపారు.

కలగళ్ల అభివృద్ధికి రూ.4.5 కోట్ల మంజూరు


వ్యవసాయ పనిముట్లను అందజేస్తున్న ప్రణయ్ కుమార్ రెడ్డి

కూడేరు: ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన, వాటర్ షెడ్ పథకం కింద కలగళ్ల అభివృద్ధికి రూ.4.5 కోట్లు నిధులు మంజూరైనట్లు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం వాటర్ షెడ్ చైర్మన్ కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కలగళ్లలో 80 శాతం సబ్సిడీతో మంజూరైన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్‌షెడ్ స్కీం కలగళ్లకు ఒక వరంగా నిలుస్తుందన్నారు. రూ.4.5 కోట్ల నిధులు రైతుల, మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. తొలి విడతగా రూ.45 లక్షలతో సబ్సిడీ స్ప్రేయర్లు, స్పింకర్లు, టార్పాలిన్లు, పీవీసీ పైపులు, ట్రాక్టర్ పనిముట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే గ్రామంలో రూ.35 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయించామన్నారు. కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సువర్ణమ్మ, హనుమంత రెడ్డి, ఎంపీటీసీ ఓబుళమ్మ, ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, వైస్ ఎంపీపీ దేవ, వైఎస్సార్‌సీపీ నేతలు బైరెడ్డి రామచంద్రారెడ్డి, రాచన్నగౌడ్, హేమసుందర్, చితంబరం, ధనుంజయ్య, దేవేంద్ర, గంగాధర్, సుబ్బయ్య, నీలకంఠరెడ్డి, డ్వామా ఏఓ విశ్వనాథ్‌రెడ్డి, జేఈ ఓబుళపతి, అగ్రోస్ ప్రతినిధి శర్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీచరణ్

కుందుర్పి: సీఎం జగనమోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జంబుగుంపల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నరసింహమూర్తి, కిష్టప్ప, వన్నూరుస్వామి తదితర కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీచరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేర్చారు. ఈ సందర్భంగా శ్రీచరణ్ మాట్లాడుతూ.. జూన్ 3వ తేదీతో నియోజకవర్గ వ్యాప్తంగా 197 గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తవుతున్న సందర్భంగా 4వ తేదీన మంత్రి స్వగృహం ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అపిలేపల్లి, కుందుర్పి, జంబుగుంపల, నిజవళ్లి, మలయనూరు, బసాపురం,ఎర్రగుంట తదితర పంచాయతీల్లో కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సచివాలయ మండల కన్వినర్ రాము, మండల కన్వినర్ సత్యనారాయణశాస్త్రి పాల్గొన్నారు.

బాబువి మోసపూరిత హామీలు

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు


కంబదూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


బొమ్మనహాళ్: మహిళకు పథకాల కరపత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

కంబదూరు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాళ్ల అనంతపురం, ఎర్రబండ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. నాలుగేళ్ల జగనన్న పాలనలో చేకూరిన లబ్ధిని వివరించి అంకెలతో సహా ముద్రించిన బుక్‌లెట్‌లను అందజేశారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పలు సమస్యలకు పరిష్కారం చూపారు. గతంలో చంద్రబాబు 14 ఏళ్లు పాటు అధికారంలో ఉన్నా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ఒకానొక సమయంలో టీడీపీ మేనిఫెస్టోను కనబడకుండా దాచేసిన చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు. జగనన్నకు అందరం అండగా నిలిచి మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ భీమేష్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచులు సంధ్య, మంగమ్మ, శివ, చెన్నయ్య, వైస్ సర్పంచ్ శ్యామంత్‌రెడ్డి, ఎంపీటీసీలు మారెన్న, బసప్ప, నాయకులు హరినాథ్, అమర్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఐపార్లపల్లి వెంకటేశులు, చెర్లోపల్లి గోవింద్, రాళ్లపల్లి మారెన్న, గంగాధర్, పాళ్లూరు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు బాబుకు ఓట్లు వేయొద్దు

బొమ్మనహాళ్: ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. మహానాడులో ఆయన విగ్రహానికే దండలు వేసి అక్కడి నుంచే మేనిఫెస్టోను విడుదల చేసి మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజల ముందుకొస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని గోవిందవాడ-1 గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. 2014లో అబద్ధపు హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసి.. అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ వెబ్‌సైట్ నుంచి దాన్ని తొలగించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎన్నికలకు ముందు రెండు పేజీల మేనిఫెస్టోను విడుదల చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 99 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. నందమూరి రామారావును మానసిక క్షోభకు గురిచేసి చెప్పులతో కొట్టించిన చంద్రబాబుకు ఇంకా ఎన్టీఆర్ అభిమానులు ఓట్లు వేయాలని చూడటం సరికాదన్నారు.ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు ఓట్లు వేస్తారా.. ఒక్క మగాడు జగనన్నకు ఓట్లు వేస్తారా.. అనే విషయం ఎన్టీఆర్ అభిమానులే ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షకీలా బేగం, ఈఓఆర్డీ విజయమ్మ, మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ వన్నూరుస్వామి, తిప్పేస్వామి, వన్నల్లి రామాంజినేయులు, రామక్రిష్ణ, ఆనంద్‌రెడ్డి, మనోహర్‌శెట్టి, సుధాకర్, రాజశేఖర్, దివాకర్, సర్పస్ బడిగే వన్నూరుస్వామి, రాముడు, రామాంజి పాల్గొన్నారు.

నేడు యానిమేటర్లతో సమావేశం

కళ్యాణదుర్గం: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి ఉషశ్రీచరణ్ బుధవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కుందుర్పి, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కంబదూరు, శెట్టూరు మండలాల్లోని యానిమేటర్లతో సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కళ్యాణదుర్గం పట్టణం, కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని గ్రామ, వార్డు వలంటీర్లతో సమావేశం కానున్నారు. సాయంత్రం మండల పరిధిలోని కొత్తూరు, గరుడాపురం, బోయలపల్లి, నారాయణపురం, పాలవాయి, చాపిరి, హులికల్లు, బోరంపల్లి గ్రామాల్లో మంత్రి పర్యటించనున్నారు.

సంక్షిప్త సమాచారం

రూ.1.56 కోట్లతో నాడు-నేడు పనులు

శెట్టూరు: మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను జూన్ 12లోపు పూర్తి చేయాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యాటకల్లు, మంగంపల్లి పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ప్రధానోపాధ్యాయులు సిల్వలత, లలితమ్మకు ఆదేశించారు. మండలంలో రెండో విడతలో 36 పాఠశాలల్లో నాడు-నేడు పనులు జరుగుతున్నాయన్నారు. ఇందుకోసం రూ.1.56 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. స్కూల్ కమిటీ చైర్మెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అటు అమ్మ ఒడి అర్హుల జాబితా ఆయా గ్రామ సచివాలయాల్లో ఉంటుందని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకోరావాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ పాల్గొన్నారు.

గొటుకూరులో ఆర్డీఓ పర్యటన

కూడేరు: మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో మంగళవారం తహసీల్దార్ సక్సేనాతో కలిసి ఆర్డీఓ మధుసూదన్ పర్యటించారు. ఇటీవల కదిరప్ప అనే రైతుకు చెందిన సర్వే నంబర్ 236లోని రెండెకరాల భూమిని జగనన్న లేఅవుట్‌కు తీసుకుని.. వేరే భూమిని కేటాయించారు. కానీ ఆ రైతు లేఅవుట్‌కు భూమిని ఇవ్వనని అడ్డుపడటంతో ఆర్డీఓ, తహసీల్దార్ రైతుతో మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించిన భూమి వ్యవసాయానికి బాగుంటుందని రైతుకు సర్ది చెప్పారు. పేదలు నిర్మించుకుంటున్న ఇళ్లకు అడ్డుపడవద్దని సూచించారు. వీఆర్వో సాయిరామ్ రెడ్డి, సర్వేయర్ వన్నూరు స్వామి పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోండి

కుందుర్పి: మండల వ్యాప్తంగా కొందరు సచివాలయ సిబ్బంది విధులకు దుమ్మాకొట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని బండమీదపల్లి సొసైటీ అధ్యక్షుడు వన్నూర్ రెడ్డి, నిజవళ్లి సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పేర్కొన్నారు. నిజవళ్లి గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లు విధులకు హాజరుకావడం లేదన్నారు. విధులకు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని సర్పంచ్ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు హాజరుకాని సిబ్బందిపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

పరామర్శ

కూడేరు: మండలంలోని కలగళ్లలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రైతు సంజీవ కుటుంబ సభ్యులను మంగళవారం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. తర్వాత అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ నేత దామోదర్ రెడ్డిని కలిశారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనే సీఐటీయూ లక్ష్యం

రాయదుర్గంటౌన్: కార్మికులు, శ్రామికుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటం చేస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సహాయ కారర్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. పట్టణంలో కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, సీఐటీయూ నాయకులు మధు, అంజి, నాగరాజు, మున్సిపల్ కార్మికులు రాము, వన్నూరుస్వామి, సిద్దలింగ, విజయ్, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్వేయర్ మృతి

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని కాదలూరు సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంజే ప్రభాకర్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి ఫోన్‌లో కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాదలూరు, దొడగట్ట సర్పంచులు లీలావతి, అంజినేయులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతరెడ్డి, గొడిశెలపల్లికి చేరుకున్నారు. సర్పంచ్ రాళ్ల రామలక్ష్మి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డితో కలసి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. దహన సంస్కారాలకు సచివాలయాల కన్వీనర్ రూ.10 వేల నగదు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డీటీ బసవకుమార్, ఇతర సచివాలయాల సిబ్బంది ప్రభాకర్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని షిర్డీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామికి పంచామృతాభిషేకం, అర్చనలు, మహామంగళ హారతి తదితర కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త పారావిశ్వనాథ్ (చిట్టిన్న),అర్చకులు అనంత స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

కణేకల్లు: మండల కేంద్రంలోని సంజయ్‌నగర్‌లో మంగళవారం ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో వరిగడ్డి తీసుకెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ, వరిగడ్డి కాలిపోయాయి. వివరాలు.. కణేకల్లులోని దిగువవీధికి చెందిన రైతు కాగడి మాబు పశువుల మేత కోసం రూ.10 వేలు వెచ్చించి కొనుగోలు చేసిన వరిగడ్డిని ట్రాక్టర్‌లో ఇంటికి తరలిస్తుండగా విద్యుత్‌తీగలు తగిలాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వరిగడ్డి కాలిపోయింది. అలాగే ట్రాక్టర్ ట్రాలీ, ఇంజిన్, టైర్లు దెబ్బతిన్నాయి. సుమారు రూ.1.20 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

రాయదుర్గం రూరల్: బాల్య వివాహాలు చేస్తే చర్యలు తీసుకుంటామని బాలికా సంరక్షణ ప్రత్యేకాధికారి చంద్రకళ, సీఐ లక్ష్మణ్ణ, ఎంపీడీఓ కొండయ్య, ఎంఈఓ నాగమణి, తహసీల్దార్ మారుతి హెచ్చరించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఐసీడీఎస్ సీడీపీఓ ప్రభావతి అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలన, 2006 బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. అన్ని శాఖల అధికారుల సమష్టి కృషితో బాల్య వివాహాలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రఘురామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, నాగరత్న, అంజినమ్మ, అసిస్టెంట్ సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ట

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ముత్తరాసి కాలనీలో చౌడేశ్వరీ దేవి నూతన ఆలయంతో పాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగింది. మంగళవారం అనేగుంది సింహాసన సరస్వతి మూల పీఠాధిపతి పురోహితరాద రవిశాస్త్రి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించారు. విగ్రహదాత, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, భారతి దంపతులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీలక్ష్మీ, తిమ్మరాజు, ఆంజనేయులు, నరసింహులు, గ్యాస్ ఆనంద్, వినాయక , సిద్దప్ప, రాముడు, శీనా, నాగేంద్ర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం మాంసం విక్రయిస్తే చర్యలు

ఉరవకొండ: ఫ్రిజ్‌లో ఉంచిన నాసిరకం మాంసం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతారా అంటూ ఉరవకొండ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కాంతమ్మ మటన్ వ్యాపారులపై మండిపడ్డారు. మంగళవారం నాసిరకం మాంసం విక్రయాలపై విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మొలకబాల రామాంజినేయులు ఫిర్యాదు మేరకు అధికారులు ఉరవకొండ గవిమఠం సమీపంలో ఉన్న మటన్, చికెన్ మార్కెట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్యంగా ఉన్న పొట్టేలు, మేక మాంసాన్ని మాత్రమే విక్రయించాలన్నారు. ఏ రోజుకు ఆరోజు మాంసాన్ని విక్రయించుకోవాలన్నారు. ఫ్రిజ్‌లో మాంసాన్ని నిల్వ ఉంచి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈఓ గౌస్ సాహెబ్ మాట్లాడుతూ.. మటన్ మార్కెట్‌లో వ్యర్థాలు ఎక్కడిపడితే అక్కడ పారవేయకుండా చెత్త కుండీలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వెంకటస్వామి, మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్, ఉపసర్పంచ్ వన్నప్ప, పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

విడపనకల్లు/వజ్రకరూరు: విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు ఆర్బీకేలో సబ్సిడీ వేరుశనగను ఎంపీపీ పుష్పావతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని ఆర్బీకేలో సర్పంచ్ మోనాలిసా, వైస్ ఎంపీపీ ఉస్మాన్ తదితరులు విత్తన వేరుశనగ అందజేశారు. ఆయా కార్యక్రమాలో వ్యవసాయ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.